# Press Statement on incident involving loss of lives of Indian fishermen

January 21, 2021

## భారతీయ మత్స్యకారుల మరణానికి సంబంధించిన సంఘటనపై పత్రికా ప్రకటన

జనవరి 21, 2021

శ్రీలంక నేవల్ క్రాఫ్ట్ మరియు భారతీయ మరబోటు (వెసెల్)లు ఒకదానినొకటి ఢీకొనడంతో దురదృష్టవశాత్తు ముగ్గురు భారతీయ మత్స్యకారులు అలాగే ఒక శ్రీలంక జాతీయుడు మరణించడం పట్ల మేము షాక్‌కు గురయ్యాం.

ఈ సంఘటనకు సంబంధించి శ్రీలంక విదేశాంగ మంత్రికి మన హై కమీషనర్ నేడు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక తాత్కాలిక హై కమీషనర్‌కు తీవ్ర హెచ్చరికను కూడా జారీచేశాం.

ప్రాణాలు కోల్పోవడంపై మన తీవ్రమైన బాధను వ్యక్తం చేస్తూ, మత్స్యకారులకు సంబంధించిన అంశాల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని మేము ఉద్ఘాటించాం. దీనికి సంబంధించి ఇరు దేశాల ప్రభుత్వాల మధ్యనున్న ప్రస్తుత అవగాహన ఒప్పందాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశాం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కచ్చితంగా మరిన్ని ప్రయత్నాలను చేపట్టాల్సిందేనని తెల్చిచెప్పాం.

**న్యూఢిల్లీ**

**జనవరి 21, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.